# ప్రజాజ్యోతి

## ఆదిలాబాద్

### మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం 25-12-2025 | పేజీలు: 16


## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు. ఎస్సై అనూష

**జన్నారం,డిసెంబర్24(ప్రజాజ్యోతి):** మద్యం సేవించి వాహనాలు నడిపితే అట్టి వారిపై మోటార్ వాహన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష అన్నారు. బుధవారం రోజున మండలంలోని ఇంధనపల్లి గ్రామంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ప్రాణ భద్రతా దృష్ట్యా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ,పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే లైసెన్స్ సస్పెన్షన్, జరిమానా మరియు న్యాయస్థానంలో హాజరుపరుస్తామని, అవసరమైతే జైలు శిక్ష కూడా విధించబడునని అన్నారు.ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# బాధితులకు అండగా జిల్లా పోలీసులు ఉండేలా కర్తవ్యాబోధన

- బాధితులకు అండగా జిల్లా పో లీసులు ఉండేలా కర్తవ్యాబోధన
- సిబ్బందికి క్రమశిక్షణ నీతి నిజా యితీ తప్పనిసరి
- సమాజంలో పోలీసు కీర్తి ప్రతి ష్టలు పెంచేలా విధుల నిర్వహ ణ చేపట్టాలి.
- కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞాన వినియోగం కీలకము
- మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాల నిర్వహణ అరికట్టాలిలి
- ప్రజారక్షణలో పోలీసు వ్యవస్థ అనునిత్యం పాటుపడాలి
- స్టేషన్ రికార్డులు, పరిసరాలు, పెండింగ్ కేసుల వివరాలపై పూర్తి సమీక్ష
- వార్షిక తనిఖీలలో భాగంగా తలమడుగు పోలీస్ స్టేషన్ కార్యాలయ పరిశీలన : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

6లో



## సమస్యలను సీఎం రేవంత్ రె డ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీ సుకెళ్తా

**ఉట్నూర్ , డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ అసెంబ్లీ నియోజ కవర్గంలో నెలకొన్న నీటిపారుదల సమస్యలను ఆ శాఖ మం త్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలంగా ణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లి పరిష్క రించేందుకు కృషి చేస్తానని ఖా నాపూర్ ఎమ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. బుధ వారం ఉట్నూర్ క్యాంపు కా ర్యాలయంలో నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మె ల్యే వెడ్మ బొజ్జు పటేల్ నీటి పా రుదల శాఖ అధికారులతో స మీక్ష సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా అధికారు లు పలు సమస్యలను ఎమ్మె ల్యే ద్రుష్టికి తీసుకువచ్చారు. కడెం ప్రాజెక్టు ఎడమ కాలువ మ రమ్మత్తులపై, అడవి ప్రాం తాల ద్వారా ప్రవహించే కాల్వ ల మరమ్మతులకు అటవీ శాఖ అధికారుల అనుమతుల ఇ బ్బందులను ఎమ్మెల్యేకు సూ చించారు. కడెం ప్రాజెక్టు కు మ హార్దశతో పాటు, ఇతర సమ స్యలపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి ల ద్రు ష్టికి తీసుకెళ్తానన్నారు.



## కటకటాల్లోకి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన మరో ఇద్దరు వ్య క్తులు

- రెడ్ క్రాస్ సొసైటీకి అందజేసిన స్థలం కబ్జా కి యత్నించిన నిం దితులు
- ఫోర్జరి పత్రాలతో కబ్జా, అధికా రులను తప్పుదోవ పట్టించి, ఇంటి నెంబర్ సైతం తీసుకున్న నిందితులు
- ముగ్గురి పై టు టౌన్ పోలీస్ స్టే షన్ లో కేసు నమోదు, అరెస్టు, రిమాండ్ తరలింపు
- ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్ట ర్ కె నాగరాజు

7లో

# అనధికార ఆర్ఎంపీ డాక్టర్ అరెస్ట్

**ఇంజక్షన్ల వల్ల వృద్ధ మహిళ మృతి**

**బేల, డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి) :** అర్హత లేకుండా ఆర్ ఎం పీ డాక్టర్‌గా చలామణి అవుతూ, హైడోస్ ఇంజక్షన్లు ఇచ్చిన కారణంగా వృద్ధ మహిళ మృతి చెందిన ఘటనలో నిందితుడిని బేల పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదిలాబాద్ జిల్లా బేల మండ లం, ఇందిరానగర్‌కు చెందిన ఊరవేత శాంతాబాయి (65) అనే వృద్ధ మహిళకు ఛాతి నొ ప్పి, తల తిరుగుడు ఉందని చె ప్పగా, అర్హత లేకున్నప్పటికీ నిందితుడు లక్ష్మణ్ అనే వ్యక్తి ఆమెకు ఇంజెక్షన్ లు, గోలీలు ఇచ్చినట్లు విచారణలో వెల్ల డైంది. అనంతరం ఆమె అస్వ స్థతకు గురై కింద పడిపోవడం, 108 అంబులెన్స్ ద్వారా అది లాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తర లించగా అప్పటికే మృతి చెంది నట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై నమోదైన క్రైం నం. 230/2025 యు/సెక్షన్ 105 బిఎన్ ఎస్ బేల పోలీస కేసులో విచారణ చేపట్టిన పో లీసులు, నిందితుడు అర్హత లేకుండా గత 15 సంవత్సరా లుగా ఆర్ ఎం పీ డాక్టర్‌గా చలామణి అవుతూ, అమా యక ప్రజలకు హైడోస్ ఇంజక్షన్ లు ఇస్తూ అక్రమంగా డ బ్బులు సంపాదిస్తున్నట్లు గుర్తిం చారు. విచారణలో నిందితుడి వద్ద నుండి ఉపయోగించిన సి రంజీలు, ఇంజక్షన్ లు, మందు గోలీలను స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించారు. గతంలో కూడా ఇతనిపై ఇలాం టి కేసులు నమోదు అయినట్లు పోలీసుల దర్యాప్తులోతేలింది. నిందితుడు ప్రజల



ప్రాణాలతో చెలగాటమాడుతూ అక్రమ వైద్యచర్యలకు పాల్పడుతు న్నాడని, అర్హతలేని వైద్యులపై కఠిన చర్యలు తప్పవని పోలీ సులు హెచ్చరించారు.

**ప్రజలకు సూచన:**

ప్రజలు తమ ఆరోగ్య సమస్య ల విషయంలో తప్పనిసరిగా ప్రభుత్వ లేదా గుర్తింపు పొంది న అర్హత కలిగిన వైద్యుల వద్ద మాత్రమే చికిత్స పొందాలని, అర్హతలు లేని వ్యక్తుల వద్ద ఇం జక్షన్ లు లేదా మందులు తీసుకోవద్దని పోలీస్ శాఖ సూచి స్తోంది. అనధికార వైద్య చర్య లు గమనించినట్లయితే వెంట నే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కేసు లో నిందితుడిని అరెస్ట్ చేసిన జైన థ్ సీఐ, బేల పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో బేల ఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సోషల్ మీడియాలో మరింత రాణించాలి

**ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**నేరడి గొండ, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వ్యక్తిగత పిఆర్వో మజ ర్ జన్మదిన సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తన నివాసంలో శాలువాతో ఘణం గా సన్మానించి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా మజర్ ఎమ్మెల్యే ఆశీ ర్వాదం తీసుకున్నారు. ఈ సం దర్భంగా అనిల్ జాదవ్ మా ట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తర ఫున సోషల్ మీడియాలో మజ ర్ పాత్ర కీలకమైందని, ఎన్నో ఏళ్లుగా పార్టీ బలోపేతం కోసం కష్టపడుతూ ఆదిలాబాద్ జిల్లా లో అత్యంత చురుకుగా ప్రభు త్వాన్ని ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ చే సిన అభివృద్ధిని ప్రజలకు వివ రిస్తూ రాణిస్తున్న మజర్ కు మంచి భవిష్యత్తు ఉందని అ న్నారు. ఈ కార్యక్రమం లో పలు వురు బిఆర్ ఎస్ పార్టీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# కడెం ప్రాజెక్టు ఆధునీకరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

**నీటిపారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఖానాపూర్ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గం లో గల ఏకైక భారీ ప్రాజెక్టు కడం భవిష్యత్తులో ఎలాంటి వడదడుగులు లేకుండా శాశ్వతంగా రైతాంగానికినిరు అందించే దశలో చర్యలు తీసుకోవడానికి అధికారులు పూనుకోవాలని బుధవారం ఉదయం ఉట్నూర్ క్యాంపు కార్యాలయంలో ప్రాజెక్టు మ్యాప్ తో పాటు ప్రతిపాదనలు జీవోలకు సంబంధించిన వాటిని క్షుణ్ణంగా పరిశించి సుమారు గంటన్నర పాటు సమీక్షించారు కడెం ప్రాజెక్టు అధికారులైన ఈ ప్రవీణ్ కుమార్ డి వీరన్న ఏఈలు మురళీకృష్ణ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు రాబోవు రోజుల్లో కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిగా ఆధునికరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత కడెం ప్రాజెక్టు కు వరద గేట్లు దెబ్బతింటే 9 కోట్లకు పైగా నిధులతో మరమ్మత్తులు చేయించిన సంగతిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ముందస్తుగా ప్రాజెక్టుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రాజెక్టు పై ప్రతిరోజు గమనిస్తూ ఉండాలని ఎక్కడైనా ప్రాజెక్టుకు ప్రమాద సమస్యలు తలెత్తుతే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. కడెం ప్రాజెక్టు ఆధునీకరణకు ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లు నిధుల మంజూరుకు హామీ ఇచ్చారని ఆధునీకరణ పనులకు ప్రణాళికలు సిద్ధం చేసి తనకు అందించాలని అన్నారు. ప్రాజెక్టుకు ఉన్న రెండు ప్రధాన కాలువలకు చివరి ఆయకట్ట వరకు సాగునీరు వెళ్లేందుకు కాలువలకు ఏమైనా మరమ్మత్తులు అవసరమా, అవసరమైతే కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. కాలువలు అడవి నుండి ఉన్నందున అటవీశాఖ నుండి ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. సాగునీటి విషయంలో కూడా రైతులను ఇబ్బందికి గురి చేయొద్దని ప్రాజెక్టుకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్న తనకు వెంటనే తెలుపాలని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలోపు రాష్ట్రస్థాయి అధికారులతో సంబంధిత మంత్రుల సమక్షంలో సమావేశం నిర్వహిస్తామని దీనికి పూర్తిస్థాయిలో కడెం ప్రాజెక్టుకు సంబంధించిన సమాచారాన్ని వెంట తీసుకొని అధికారులు రావాల్సి ఉంటుందని ఆదేశించారు

# గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోండి

**ప్రిన్సిపాల్ వినోద్ సాద**



**ఖానాపూర్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు జరిగే ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ ఇచ్చోడ పాఠశాల ప్రిన్సిపాల్ వినోద్ సాదా ఒక ప్రకటనలో తెలిపారు ఈ మేరకు ఆన్లైన్లో విద్యార్థులు 100 రూపాయల రుసుము చెల్లించి దరఖాస్తు లు జనవరి 21 లోగా ఆసక్తిగల విద్యార్థులు ఆసక్తిగలదరఖాస్తులు చేసుకోవాలన్నారు ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అనంతరం మెరిట్ విద్యార్థులకు ఆయా గురుకులాల్లో ప్రవేశాలు కల్పిస్తారని వినోద్ సాద తెలిపారు

# అబాకస్ పోటీలో మెరిసిన అశ్విక్

**బోథ్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రానికి చెందిన వేదం పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి అబాకస్ లో తమ ప్రతిభను చాటారు. నిర్మల్ పట్టణంలో మంగళవారం విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ జిల్లా స్థాయి పోటీలలో వేదం పాఠశాల విద్యార్థి తూము అశ్విక్ నాలుగవ తరగతి అబాకస్ వేదిక్ మాథ్స్ జోనల్ లెవెల్ కాంపిటీషన్ లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అలాగే రైజింగ్ స్టార్స్ గా ఏలేటి నిశాంత్ ఆరవ తరగతి,నల్మెల వినోద్ ఆరవ తరగతి, ఎక్కర్ల సంజన ఐదవ తరగతి,ప్రణీత్ ఒకటవ తరగతి శ్రీ చంద్ర ఒకటో తరగతి విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లుగా పాఠశాల ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పచ్చిపాల సంతోష్, ఉపాధ్యాయులు అభినందించారు.



# చామనపల్లి గ్రామ నూతన సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్ కు మిత్రుల సన్మానం

**లక్షణ చాంద, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** మండలంలోని చామనపల్లి గ్రామంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లక్ష్మి సుదర్శన్ ను వారి చిన్ననాటి మిత్రులు బుధవారం రోజున శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మిత్రులు మాట్లాడుతు మా చిన్ననాటి మిత్రుడు గ్రామ సర్పంచ్ గా కావడం మాకు ఎంతో గర్వకారణం అన్నారు. అలాగే గ్రామాన్ని మంచి అభివృద్ధి పథంలో నిలపాలని, మంచి సర్పంచ్ గా గుర్తింపు పొందాలని, రాజకీయంగా మంచి స్థాయిలో నిలవాలని



వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య, గంగారెడ్డి, రమేష్, లక్ష్మీ రాజం, రాజ రెడ్డి, రవి నారాయణ, ఇతర మిత్రులు పాల్గొన్నారు.

# దస్తురాబాద్ గ్రామ సర్పంచ్ వరేపల్లి గోపాల్ ప్రమాణస్వీకారం పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**దస్తురాబాద్ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి ):** దస్తురాబాద్ గ్రామ సర్పంచ్ వరేపల్లి గోపాల్, ఉప సర్పంచ్ మల్లవ్వ, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారానికి నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారితో ప్రమాణ స్వీకారం చేయించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని పాలకవర్గంకు హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ముఖ్య అధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# బైంసా మునిసిపల్ కార్మికులు సీఐటీయూ సంఘంలో చేరిక



**నిర్మల్, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా బైంసా మున్సిపల్ కార్మికులు 6వ రోజుల నుంచి ధర్నా చేస్తున్నారు. ఈరోజు ముఖ్యఅతిథిగా బొమ్మెన.సురేష్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో బైంసా మున్సిపల్ కార్మికులకు సిఐటియు కండువా కప్పి సంఘం లో ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మెన.సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర 2023లో జీవో నెంబర్ 60 ప్రకారము 16,600 వేతనం రాష్ట్రవ్యాప్తంగా 30 శాతం పిఆర్సి ఇంప్లిమెంట్ చేయాల్సిన మున్సిపాలిటీ అధికారులు బైంసా మున్సిపాలిటీలో 10540 అమలు చేస్తున్నారు. ఒక నెలకు 6000 రూపాయల నుంచి సంవత్సరానికి 72 వేల రూపాయలు కార్మికుడు నష్టపోతున్నాడు. 150 మంది కార్మికులకు 3 కోట్ల 24 లక్షల 3 సంవత్సరాల్లో నష్టపోయారు. కార్మికులకు గత మూడు సంవత్సరాలు నుంచి కార్మికుల కొట్టగొట్టే పని మున్సిపాలిటీ అధికారులు జిల్లా కలెక్టర్ గారు చేయడం జరుగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా 2023 సంవత్సరం నుంచి 30 శాతం పీఆర్సీ పెంచడం జరిగింది . కానీ బైంసా మున్సిపాలిటీలో దీన్ని అమలు చేయకపోవడమా,లేదా పక్కదారి పట్టియడమనేది ప్రశ్నార్థకంగా మారింది. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు డిమాండ్ చేస్తుంది. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, మునిసిపల్ అధికార యంత్రాంగం కార్మికులతో చర్చించి సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ రూపొందించాలని లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. కార్మికులను సిఐటియు లోకి ఆహ్వానించడం జరిగింది ఇందుకు కార్మికులు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్, అమృత్,నాగేష్, విజయ్ బాబుకతం, వికాస్,శివ,రాధా గాజుబాయ్, సావిత్రి,సావిత్రిబాయి, మమ్మద్. మైమూత్ ఇమ్రాన్ ప్రమోద్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు రహిత సమాజమే లక్ష్యం

**-డిప్యూటీ పారా మెడికల్ అధికారి వామన్ రావ్**



**బోథ్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించాలనే ధ్యేయంతో ఆశా కార్యకర్తలచే ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ పారా మెడికల్ అధికారి వామన్ రావ్ అన్నారు. కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమంలో భాగంగా ఈ నెల 31 వ తేదీ వరకు నిర్వహించనున్న సర్వేను బుధవారం మండలంలోని బోథ్,పొచ్చెర గ్రామాలతో పాటు సోనాల మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్న ఇంటింటా సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంపై పాలిపోయిన,రాగి రంగుగల మొద్దు బారిన మచ్చలు, కాళ్ళు, చేతుల్లో తిమ్మిర్లు ఎవరికైనా ఉన్నట్లయితే తమ ఇంటికి వచ్చే ఆశా కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి చూపించుకోవాలని కోరారు. ఎం. డి. టి. తో కుష్టు వ్యాధి పూర్తిగా నయమవుతుందని, అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఈ మందులు ఉచితంగా లభిస్తాయని తెలిపారు. ప్రాథమిక దశలో గుర్తిస్తే ఎలాంటి అంగవైకల్యం కలగదని పేర్కొన్నారు. 2027 సంవత్సరం వరకు భారతదేశాన్ని కుష్టు రహిత భారతదేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని అన్నారు. దీనికి ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఆశా కార్యకర్తలు సైతం సర్వేలో భాగంగా ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ఆయా గ్రామాలలో కుష్టు వ్యాధి పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఎం.ఓ. రమేష్, ఆరోగ్య కార్యకర్తలు లింగారెడ్డి, గోవర్ధన్, జమున, స్నేహ, ఆశా కార్యకర్తలు అనసూయ, శారద, పుష్ప, కవిత,పులాబాయి పాల్గొన్నారు.



# దుబాయిలో తీన్మార్ మల్లన్న బీసీల సమ్మేళనం

**పాల్గొన్నతెలంగాణ ప్రవాస భారతీయులు**

**ఖానాపూర్ డిసెంబర్ 24( ప్రజా జ్యోతి ):** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో దుబాయిలో బీసీల ఐక్యత సమ్మేళన కార్యక్రమం ఇటీవల జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణకు చెందిన ప్రవాస భారతీయులు యూఏఈ దేశంలో నుంచి ఏడు రాష్ట్రాలలో ఉంటున్న వ్యక్తులు పాల్గొన్నారు బీసీల ఐక్యత కోసం అందరు సన్నద్ధం కావాలని మల్లన్న కోరారు ఈ కార్యక్రమంలో కటకం రవి,కోరవు మల్లేశం సత్యం నవనీత్ పురంశెట్టి చంద్రశేఖర్ రాపల్లి వెంకటేష్ సాయి కృష్ణ శ్రీను బాలకృష్ణ చీకటి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ బిల్లులు,వేతనాలు విడుదల చేయాలి

**నిర్మల్, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం కలెక్టర్ ఏవో కి, డిఈవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మెనసురేష్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనం మరియు మెస్ చార్జీలు, కోడిగ్రుడ్ల బిల్లులు, గత ప్రభుత్వం లో చేపట్టిన ఆల్పాహారం బిల్లులు తక్షణమే చెల్లించాలని మరియు రాగిజావ కు అదనంగా బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. మార్కెట్ ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు చార్జీలు పెంచాలి. మధ్యాహ్న భోజన కార్మికులకు నెలల తరబడి వేతనాలు రాకపోవడం తో అనేకమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం తెలియడం లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు తక్షణమే చెల్లించాలని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన మధ్యాహ్న భోజన కార్మికుల కు నెలకు 10,000 రూపాయలు ఇస్తానన్న వేతనం వెంటనే అమలు చేయాలని ఇతర డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సమస్య పరిష్కారం గాని ఎడల 2026 జనవరి నెలలో వంటలు బంద్ చేస్తాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు బోదు. గోదావరి, జిల్లా ఉపాధ్యక్షులు గంగాధర్ రాజేశ్వరి,లక్ష్మి,జిల్లా సహాయ కార్యదర్శులు లక్ష్మి,సునీత, మంగా, నాయకులు, మంజుల,గంగామణి, రాజేశ్వరి, పద్మ, ఆశవ్వ పాల్గొన్నారు

# జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ చేసిన సర్పంచ్

**సారంగాపూర్, డిసెంబర్ 24,ప్రజా జ్యోతి:** మండలంలోని యాకర్ పల్లి గ్రామంలో సర్పంచ్ వడ్ల కొండ దివ్య నవీన్ మూగజీవాలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. గొర్రెలు మేకలు ఉన్న రైతులు తప్పనిసరిగా ఈ మందును వేయించాలని దీని ద్వారా నట్టలను నివారించుకోవచ్చని సూచించారు. వీరి వెంట గ్రామస్థులు రైతులు ఉన్నారు.





# ముస్తాబైన చర్చిలు నేడు క్రైస్తవ సోదరుల క్రిస్మస్ పండగ

**ఖానాపూర్ డిసెంబర్ 24( ప్రజా జ్యోతి ):** క్రైస్తవ మతస్తులకు అత్యంత ప్రీతి పాత్రమైన పండగ క్రిస్మస్ గురువారం జరగనున్న సందర్భంగా నిర్మల్ జిల్లాతో పాటు ఖానాపూర్ ప్రాంతంలోని చర్చిలు రంగురంగులతో ముస్తాబయ్యాయి ఈ సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని సిఎస్ఐ చర్చి లో నేడు జరిగే క్రిస్మస్ ప్రార్థనలకు అనుగుణంగా ఏర్పాట్లను నిర్వాహకులు పూర్తి చేశారు ఏసుక్రీస్తు పరలోకం నుంచి భూమిపై జన్మించిన సందర్భంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ,ఈ మేరకు ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్, కడెం దస్తురాబాద్ పెంబి జన్నారం ఉట్నూర్ ఇంద్రవెల్లి సిరికొండ మండల కేంద్రాలతో పాటు ఆయా మండలాల్లోని గ్రామాల్లో సైతం వివిధ రకాల చర్చిలు ఉండగా వాటిలో ప్రార్థన కనుగుణంగా సౌకర్యాలను చర్చిల పాస్టర్లు భక్తులు ముస్తాబు చేసుకున్నారు నేడు క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆయా చర్చల్లో ఘనంగా క్రీస్తు ప్రార్థనలు వేడుకలను నిర్వహించుకుంటున్నట్లు పాస్టర్లు తెలిపారు

శాసనమండలి సమావేశాల్లో

# గల్ఫ్ కార్మిక సమస్యలపై చర్చించాలి

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కోరిన తెలంగాణ గల్ఫ్ సంగం**



**ఖానాపూర్ డిసెంబర్ 24( ప్రజా జ్యోతి ):** గల్ఫ్ పర్యటనలో ఉన్న ఎమ్మెల్సీ టిఆర్పి పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న గల్ఫ్ కార్మిక సంఘ విభాగం అధ్యక్షులు కటకం రవితో కలిసి గల్ఫ్ కార్మిక సమస్యలపై చర్చించి ఎన్ఆర్ఐ పాలసీ సాధన తో పాటు ఎన్ఆర్ఐ సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించేలా త్వరలో జరగనున్న శాసనమండలిలో లేవ నెత్తాలని ఎమ్మెల్సీ మల్లన్న ను తెలంగాణ గల్ఫ్ కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణ దొనికని కోరారు

# మూగ జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ చేసిన సర్పంచ్

**సారంగాపూర్, డిసెంబర్ 24,ప్రజా జ్యోతి:** మండలంలోని కంకెట గ్రామంలో సర్పంచ్ సాహెబ్ రావ్ మూగజీవాలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. గొర్రెలు మేకలు ఉన్న రైతులు తప్పనిసరిగా ఈ మందును వేయించాలని దీని ద్వారా నట్టలను నివారించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి సునీల్ శ్రావణ్ రైతులు పాల్గొన్నారు.

# మీ డబ్బు - మీ హక్కుపై కలెక్ట రేట్‌లో అవగాహన

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి):** బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి, వివిధ కారణాల వల్ల పది సం వత్సరాలుగా లావాదేవీలు జరగని ఖాతాల్లోని సొమ్మును ఖాతాదారులు లేదా వారి వా రసులకు అందించే దిశగా రిజ ర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆ ర్బీఐ) ప్రత్యేక కార్యక్రమాలు చే పట్టిందని ఎమ్మెల్యే పాయల శంకర్ తెలిపారు. బుధవారం ఆదిలాబాద్ కలెక్టర్ సమావేశ మందిరంలో "మీ డబ్బు %-% మీ హక్కు" అనే అంశంపై నిర్వ హించిన అవగాహన కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు. ఆర్బీ ఐ సూచనల మేరకు లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్ పై చ ర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ బ్యాం కుల్లో సుమారు రూ.29 కోట్ల విలువైన డిపాజిట్లు పెండింగ్ లో ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా కొందరు ఖా తాదారులు/వారసులు క్లెయి మ్ చేయగా, బ్యాంకుల వారీ గా నగదును ఎమ్మెల్యే పాయ ల శంకర్, అదనపు కలెక్టర్ శ్యా మల దేవి చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ, గతంలో ఖాతాలు తెరి చి పది సంవత్సరాల పాటు ఎ లాంటి లావాదేవీలు లేని ఖా తాలను బ్యాంక్ అధికారులు గుర్తించారన్నారు. ప్రజల సొ మ్ము ప్రజలకే చేరేలా ఆర్బీఐ 'ఉద్గామ్' (%ఖఱ+ూవీ%) యాప్ ద్వారా సులభమైన విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. సరైన అ వగాహన లేక నామినీలు తెలి యక ఖాతాల్లో డబ్బు అలాగే ఉండిపోయిందని చెప్పారు. ఉ ద్గామ్ యాప్ ద్వారా వివరాలు తెలుసుకుని, సంబంధిత బ్యాం కులను సంప్రదించి అవసర మైన పత్రాలు సమర్పిస్తే నగదు ను పొందవచ్చని సూచించా రు. ఈ విషయంపై బ్యాంక్ సి బ్బంది, అధికారులు, మహిళా సంఘాలు విస్తృత అవగాహన



కల్పించాలని కోరారు. అదనపు కలెక్టర్ శ్యామల దేవి మాట్లా డుతూ ఫైనాన్షియల్ రంగంలో క్లెయిమ్ చేయని ఆస్తులను త్వ రితగతిన పరిష్కరించేందుకు ఆర్బీఐ మార్గదర్శకాల మేరకు అవగాహన కార్యక్రమాలు ని ర్వహిస్తున్నామని తెలిపారు. పది సంవత్సరాలుగా లావాదే వీలు లేని ఖాతాలను గుర్తించి, అందులోని డబ్బును ఖాతా దారుల వారసులకు అందిం చేలా ప్రణాళికలు రూపొందిం చామన్నారు. క్షేత్రస్థాయిలో అ వగాహన కల్పించేందుకు డీ ఆర్ డీఓ, ఎన్‌హెచ్‌జీ గ్రూపుల ద్వారా కార్యక్రమాలు చేపడు తున్నామని చెప్పారు. గత నె ల రోజులుగా లీడ్ బ్యాంక్ మే నేజర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మాలు కొనసాగుతున్నాయని, ప్రజలు ఉద్గామ్ యాప్ ద్వారా అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల వివరా లు తెలుసుకోవచ్చని తెలిపా రు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజే శ్వర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఉ త్పాల్ కుమార్ దాస్, ఆర్బీఐ రాష్ట్ర అధికారి దామోదర్, ఎస్ బీఐ చీఫ్ మేనేజర్ చంద్రశేఖర్, డీఆర్‌డీఓ, జడ్పీ సీఈఓ రవీం దర్ రాథోడ్, డీఎంహెచ్ నరేంద ర్ రాథోడ్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, సిబ్బంది, ఖాతాదా రులు, మెప్మా సిబ్బంది పాల్గొ న్నారు.

# దేశ హితం కోసం అనునిత్యం పాటుపడిన మహనీయుడు వాజ్ పేయ్

**ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్**

**ఆదిలాబాద్ లో ఘనంగా అటల్ బిహారీ వాజపేయి జయంతి**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి):** దేశ హితం కోసం అనునిత్యం పాటు పడిన మహనీయుడు అటల్ బిహారీ వాజపేయి అని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగే ష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బుధవారం ఆదిలా బాద్ లో బిజెపి ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బి హారీ వాజపేయి జయంతి వే డుకలు ఘనంగా నిర్వహిం చా రు.మాజీ దేశ ప్రధాని అటల్ బీహారి వాజపేయి జయంతిని పురస్కరించుకొని ఆదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అ యన చిత్రపటానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. వాజ్ పేయ్ అధి కారం కోసం ఏనాడూ తాపత్రా యం పడకుండా ప్రజా సేవకు పాటు పడ్డారని పేర్కొన్నారు.



ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి బీజే పీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మా నం ద్, సంతోష్, లాలామున్నా, రా కేష్, దినేష్, రాజు, జోగు రవి, రఘుపతి, కృష్ణ యాదవ్, రా జేష్, ముకుంద్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ అసిస్మెంట్‌లను అరి కట్టాలి

**నిర్మల్, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో రోజురోజుకు అక్రమ అసిస్మెంట్ లు పెరుగుతున్నాయని జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్మల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసాక్ అలీ అన్నారు. బుధవారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ పట్టణ నడి బొడ్డున ఉన్న ఎన్టిఆర్ మినీ స్టేడియంలో ఇటీవల ఓ అసిస్మెంట్ జరిగింది. ఈ వ్యవహారంలో పెద్దల హస్తం, ప్రమేయం లేనిదే అసిస్మెంట్ జరగదని పేర్కొన్నారు. దానికి సంబందించిన ఆధారాలను రాష్ట్ర స్థాయి పై అధికారులకు పంపామని తెలిపారు. ఇందులో ప్రమేయం ఉన్న అధికారులు, నాయకుల పై విజిలెన్స్ విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అధికారులు తమ పని పట్ల నైతికత చూపి అవినీతికి ఆస్కారం లేకుండా పని చేయాలనీ హితువు పలికారు.



# మావల పోలీసులచే అసైన్డ్ భూముల అక్రమ విక్రయానికి పాల్పడిన డాక్యుమెంట్

**ఆదిలాబాద్ బ్యూరో , డిసెంబ ర్ 25, (ప్రజా జ్యోతి):** మావల పోలీస్ స్టేషన్ పరిధిలో అసైన్డ్ ప్రభుత్వ భూములను న కిలీ పత్రాలతో విక్రయించి మోసం చేసిన డాక్యుమెంట్ రైటర్‌ను మావల పోలీస్ సి బ్బంది అరెస్టు చేయడం జరి గిందని ఎస్ఐ రాజశేఖర్ తెలి పారు. ఆదిలాబాద్‌కు చెందిన గాంటా చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు ఈ కేసును నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మా వల ఎస్ఐ కె. రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

ఘటన వివరాలు:

ఫిర్యాదిదారు గాంటా చంద్ర శేఖర్ భార్య గాంటా విజయ (%ఫ్వ%) 2023 జూలైలో భట్టి సావర్గావ్ గ్రామ పరిధిలోని సర్వే నెం.14/16 లో గల ప్లాట్ నెం.19 ను రూ.1,74,000/- లకు కొనుగోలు చేశారు. ఈ లావాదేవీని నిందితుడు ఎర్లా రాజులి ( 40 ) డాక్యు మెంట్ రైటర్, నిర్వహించి డాక్ నెం.6708/2023 ద్వారా రిజి స్ట్రేషన్ చేయించాడు.తర్వాత భర్త తన భార్య పేరుమీద ఉన్న ఆస్తిని తన పేరుకు మార్చుకు నేందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లగా, ఆ భూమి %ాజ% కార్పొరేషన్ అసైన్డ్ భూమి ఎస్సీ అని, తెలంగాణ అసైన్డ్ ల్యాండ్స్ (బదిలీ నిషేధ) చట్టం, 1977 ప్రకారం విక్రయం చట్ట విరుద్ధమని అధికారులు స్పష్టం చేశారు. అప్పుడే మోసం జరిగినట్లు ఫిర్యాదిదారికి తెలిసింది.

**పోలీస్ దర్యాప్తు:**

దర్యాప్తులో, నిందితుడు డాక్యుమెంట్ రైటర్‌గా తన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భూమి అసైన్డ్ భూమి అనే విషయాన్ని దాచిపెట్టి మోసం చేసినట్లు వెల్లడైంది. 2017లో ఇదే అసైన్డ్ భూమిలో 1.00 ఎకరాన్ని రెగు సత్యమ్మ పేరుతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించి, అనంతరం ప్లాట్లుగా విభజించి విక్రయాలకు సహకరించినట్లు తేలింది. ఫిర్యాదిదారు డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగినప్పుడు, నిందితుడు ప్రాణహానీ బెదిరింపులకు పాల్పడ్డాడు.

**అరెస్ట్ %ద% స్వాధీనం:**

డిసెంబర్ 24, 2025న ఆదిలాబాద్ రిక్షా కాలనీ ప్రాంతంలో నిందితుడు ఎర్లా రాజును పోలీసులు అరెస్ట్ చేశారు. వి చారణలో నేరాన్ని అంగీకరించాడు. అతని వద్ద నుంచి నకిలీ అమ్మకపు పత్రాల జిరాక్స్ కాపీలు (డాక్ నెం.1825/2017) నకిలీ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ పత్రాలు (డాక్ నెం.6364/2025)

స్వాధీనం చేసుకున్నారు.

చట్టపరమైన చర్య:

ఈ కేసులో %జతీ. చీశ%.685/2025 కింద %ూాజ% సెక్షన్లు 420, 467, 468, 471 ప్రకారం కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. నిందితుడిపై గతంలో ట్రాఫిక్, వరకట్న సంబంధిత కేసులు ఉన్నట్లు పోలీసు రికార్డులు వెల్లడిస్తున్నాయి.

# కటకటాల్లోకి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన మరో ఇద్దరు వ్య క్తులు

**రెడ్ క్రాస్ సొసైటీకి అందజేసిన స్థలం కబ్జా కి యత్నించిన నిం దితులు**

**ఫోర్జరి పత్రాలతో కబ్జా, అధికా రులను తప్పుదోవ పట్టించి, ఇంటి నెంబర్ సైతం తీసుకున్న నిందితులు**

**ముగ్గురి పై టు టౌన్ పోలీస్ స్టే షన్ లో కేసు నమోదు, అరెస్టు, రిమాండ్ తరలింపు**

**ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్ట ర్ కె నాగరాజు**





**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి):** 1, గడుగు గంగన్న, పొన్నారి. 2, వసీం కోకర్, బొక్కలగుడ.

3, శ్రీనివాస్ (ఇదివరకే అరెస్ట్) ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన మరో ఇద్దరిని బుధవారం అరె స్టు చేసినట్లు టూటౌన్ ఇన్స్పెక్ట ర్ కే.నాగరాజు తెలిపారు. పా త హౌజింగ్ బోర్డు కాలనీ సమీ పంలో 2015లో జిల్లా పాలనా ధికారి 2,400 చదరపు అడుగు ల స్థలాన్ని ఇండియన్ రెడ్ క్రా స్ సొసైటీకి అప్పగించారు. ఈ స్థలానికి సంబంధించి పొన్నారి కి చెందిన గడుగు గంగన్న ఫోర్జ రీ పత్రాలను 2019లో సృష్టిం చాడన్నారు. అనంతరం ఆ స్థలాన్ని పట్టణంలోని బొక్కల గూడకు చెందిన వసీం కోకర్ కు 2022లో రిజిస్ట్రేషన్ చేసి, మున్సిపల్ అధికారులను త ప్పు తోవ పట్టించి ఇంటి నెంబ రు సైతం పొందాడన్నారు. ఈ విషయమై రెవెన్యూ అధికారు లు సెప్టెంబర్ 15న ఫిర్యాదు చే యగా, కేసు నమోదు చేశామ న్నారు. ప్రధాన నిందితులకు సహకరించిన రిక్షాకాలనీకి చెందిన కస్తూరి శ్రీనివాస్ ను ఇది వరకే అరెస్టు చేశామన్నా రు. మరో ప్రధాన నిందితులు గడుగు గంగన్న, వసీం కోకర్ను బుధవారం అరెస్టు చేశామ న్నారు. ప్రభుత్వ స్థలాలు ఎవ రు కబ్జాకు యత్నించినా కఠి నంగా వ్యవహరించి కేసులు నమోదు చేసి జైలుకు పంపు తామని ఆయన హెచ్చరించా రు.

# ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులుగా మంచిర్యాల జిల్లా న్యాయవాదులు

**మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 24 ప్రజా జ్యోతి :** ఈ నెల 20, 21 తేదీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీలో మంచిర్యాల జిల్లా న్యాయవాదులకు చోటు దక్కింది. మంచిర్యాల జిల్లా బార్ కు చెందిన భుజంగరావును రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా, ఆసిఫాబాద్ బార్ రాపర్తి రవి ని రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా,బెల్లంపల్లి బార్ సింగతి రాజేశ్వర్ ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, మంచిర్యాల బార్ సమత, సిర్పూర్ బార్ అల్లూరి దివాకర్, చెన్నూరు బార్ బోర్లకుంట రాజేష్, నిరంజన్ చౌదరి లను రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీలో ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పట్ల మేము చేస్తున్న ఉద్యమాలను గమనించి మాకు రాష్ట్ర కమిటీలో బాధ్యతలు ఇచ్చిన ఐ ఎల్ పి ఎ జాతీయ కమిటీ నాయకురాలు సుజాత కె చౌదంటే, రాష్ట్ర అధ్యక్షులు ఎన్ జె శాంసన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్, నియామక కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఐ ఎల్ పి ఎ నిర్మాణం, కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఐ ఎల్ పి ఎ ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. రాష్ట్ర కమిటీలో బాధ్యతలు స్వీకరించిన నాయకులకు బార్ అసోసియేషన్ నాయకులు న్యాయవాదులు తదితరులు అభినందనలు తెలిపారు



# ప్రమాద బాధితుడికి పరామర్శ

**బోథ్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని బిర్లా గొంది గ్రామంలోని రాథోడ్ సోరాజీ ఇటీవలే బైక్ ఆక్సిడెంట్ కి గురై అనారోగ్యంతో బాధపడుతున్నరు. రాథోడ్ సోరాజీ ఇంటికి వెళ్లి పరామర్శించిన మండల మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు బండారి శ్రీధర్ రెడ్డి వారు బాగోగులు అడిగి తెలుసుకొని తొందరగా కోలుకోవాలని తెలిపారు. వారి వెంట బిర్లాగొంది సర్పంచ్ రాథోడ్ రాజేందర్ పట్నాపూర్ సర్పంచ్ పంద్రం సుగుణ న్యాయవాది పంద్రం శంకర్ జాదవ్ సందీప్ ఇస్తేకార్ పాల్గొన్నారు

# వార్డు అభివృద్ధికి శాయశక్తుల కృషి



**బోథ్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో బోథ్ మండల కేంద్రంలోని 15వ వార్డు మెంబర్ గా షేక్ షాకీర్ గెలుపొందారు. ఈ సందర్భంగా షాకీర్ మాట్లాడుతూ ఏడుగురు పోటీ చేసినప్పటికీ వారు ఎవరిని కాదని తనపై నమ్మకంతో తాను చేసిన కృషిని గుర్తించిన వార్డు ప్రజలు విజయాన్ని కట్టబెట్టడం వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. అలాగే కాలనీ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేసుకొనని ఎల్లప్పుడూ కాలనీ సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటు పడతానని తెలిపారు. కాలనీ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆదివాసి గిరిజనులకు బ్లాంకెట్లు పంపిణీ చేసిన అటవీశాఖ

**సారంగాపూర్, డిసెంబర్ 24,ప్రజా జ్యోతి :** సారంగాపూర్ మండలంలోని పెండల్దారి గ్రామంలో అటవీ వన్యప్రాణి చట్టాలపై అవగాహన కల్పించి ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ జివి రామకృష్ణ రావు మాట్లాడుతూ వచ్చే వేసవి కాలంలో అటవీ ప్రాంతంలోకి వెళ్లి గిరిజనులు నిప్పు పెట్టవద్దని సూచించారు. అటవీనీ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరు పై ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజనులకు బ్లాంకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మహమ్మద్ నజీర్ ఖాన్ ఎఫ్ఎస్ఓ రషీద్, ఎఫ్ బి ఓ వెన్నెల సుజాత అటవీ సిబ్బంది పాల్గొన్నారు.



# మంచిర్యాల జిల్లాల్లో తొలి విడత దరఖాస్తుల ప్రక్రియ సజావుగా పూర్తి

**మంచిర్యాల, 24,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియ స్టోర్ టింబర్ యార్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఐఎన్టీయూసీ శ్రీరాంపూర్ ఏరియ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావ్ కోరారు . బాయి బాట కార్యక్రమంలో భాగంగా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావ్ తో పాటు ఐఎన్టియుసి బృందం బుధవారం ఉదయం ఏడు గంటలకు శ్రీరాంపూర్ స్టోర్స్ టింబర్ యార్డ్ కార్మికుల సమస్యలను వారి వద్దకు వెళ్లి అడగడం జరిగింది. శ్రీరాంపూర్ స్టోర్ కాంట్రాక్టు కార్మికుల టెండర్ పూర్తి కావడంతో 24 మంది డ్యూటీలు నిలిపివేసింది. దానివలన జనరల్ అసిస్టెంట్స్ మహిళా కార్మికులతో లారీలలో వచ్చే సామాన్లు, మిషనరీస్ మహిళా ఉద్యోగులచే డించమానటం వలన వారు బరువు పనులు చేయలేకపోతున్నారని , యాక్సిడెంట్లు జరిగే ప్రమాదం ఉన్నందువలన టింబర్ యార్డులో ఉన్నటువంటి కాంట్రాక్టు కార్మికులు 24 మందిని రెండు సంవత్సరాలు కాంట్రాక్టులో కొనసాగించాలని ఐఎన్టియుసి బృందం కోరింది. టింబర్ యార్డ్ లో కార్మికులకు టింబర్ లేక అనేక పనులు చేస్తున్నారని , వారు పీస్ రిటడ్ కార్మికులు కావటం వలన వారికీ జీతం తక్కువగా వస్తుందని కార్మికులు వారి భాద



వెళ్లబోసుకున్నారు. సింగరేణిలో లేని ఫిట్మెంట్ విధానం శ్రీరాంపూర్ స్టోర్స్ లో ఉన్నందువలన వారికీ బేసిక్ త్వరగా ఫిక్సేషన్ చేయాలని వారు రిటైర్మెంట్ దగ్గరగా ఉన్నందువల్ల వారికి న్యాయం చేయాలని ఐఎన్టియుసి బృందం యాజమాన్యాన్ని కోరింది. త్వరలో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఇక్కడ పర్యటించి వారి సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కరించేలా చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు . ఈ బాయి బాట కార్యక్రమంలో జై.శంకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించగా కేంద్ర కమిటీ నాయకులు కలవేని శ్యామ్, గారిగే స్వామి, ఏనుగు రవీందర్ రెడ్డి, తిరుపతి రాజు, లాగల శ్రీనివాస్, విష్ణు ప్రసాద్, ఫిట్ కార్యదర్శి బుఖ్య రాజు, పాల్గొన్నారు .



## ఆదివాసీల సంస్కృతి సాంప్ర దాయాలు ఎంతో గొప్పవి

### మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి):** ఆదివాసీల సాంస్కృతి సాంప్ర దాయాలు ఎంతో గొప్ప వని మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ఆదివాసీ ల ఆరాధ్య దైవం జంగుబాయి జాతర వేడుకలు కేరమెరి మం డలంలో పుష్య మాసంలో ఎం తో వైభవపేతంగా నిర్వహించ డం జరుగుతుంది. బుధవారం మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ జంగు భాయి ఆల యాన్ని దర్శించుకున్నారు. ఆ దివాసి నాయకులతో కలిసి ప్ర త్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జోగు ప్రేమేంద ర్ మాట్లాడుతూ ఆదివాసీల ఆరాధ్య దైవం జెంగుబాయి దేవాలయాన్ని సందర్శించుకో వడం సంతోషంగా ఉందన్నా రు.ఆలయాన్ని సందర్శించు కో వడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. సంస్కృతి సాంప్రదా యాలు ఎంతో ప్రత్యేకంగా ఆ కట్టుకుంటూ చరిత్రకు ఆనవా ళ్లుగా నిలుస్తున్నాయన్నారు. కొడ్రమ రాజు, ఆశన్న పోతన్న తదితరులు ఉన్నారు.

# బాధితులకు అండగా జిల్లా పో లీసులు ఉండేలా కర్తవ్యాబోధన






**తలమడుగు, డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి) :** ప్రజా రక్షణో 24 గంటలు కృషి చేస్తున్న బలమైన శక్తిగా ఉండే పోలీసు వ్యవస్థ సిబ్బం దికి క్రమశిక్షణ, సమయపాలన తో పాటుగా, నీతి నిజాయితీ లు తప్పనిసరిగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. పోలీసు సిబ్బంది వ్యవస్థ కీర్తి ప్రతిష్టల ను పెంచే విధంగా విధుల ని ర్వహణ చేపట్టాలని సూచిం చారు. వార్షిక తనిఖీ లలో భా గంగా తలమడుగు పోలీస్ స్టే షన్ కార్యాలయాన్ని జిల్లా ఎ స్పీ పరిశీలించారు. మొదటగా సిబ్బంది ఏర్పాటు చేసిన వంద నాన్ని స్వీకరించి, రూరల్ ఎస్ హ్మ్ జేసి ఆహ్వానించారు. పోలీ స్ స్టేషన్ ఆవరణ ను పరిశీలిం చి పరిశుభ్రతపై దృష్టి సారించా లని, పోలీస్ స్టేషన్ ప్రాంగణం లో చెట్లను నాటుతూ పచ్చద నా %ఎశీ%న్ని పెంపొందించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాలను పరిశీలించి వాటి స్థితిగతులను కేసు పరిస్థితిలను తెలుసుకున్నారు. పోలీసు సిబ్బంది కి కేటాయించిన వస్తువులను వారి సర్వీస్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ 24 గంటలు పనిచేసే వ్యవస్థలలో పోలీసు వ్యవస్థ కీలకమైనదని ప్రజల ధన,మాన, ప్రాణ రక్షణ బాధ్యతలను పోలీసు వ్యవస్థ చేపడుతుందని, దానిని సక్రమంగా నిర్వర్తించినప్పుడు పోలీసు కీర్తి ప్రతిష్టలు సమాజంలో ఉన్నత స్థాయికి చేరుతాయని తెలిపారు. మండల పరిధిలో ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలని, గ్రామాలను సందర్శిస్తూ వారికి సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ క్లబ్, పోలీసు అక్క, మహిళల భద్రత, షీ టీం, ముఖ్యంగా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించాలని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ పూర్తి సమాచార సేకరణ చేపట్టి ప్రజలలో మమేకం కావాలని తెలిపారు. నూతన ఆవిష్కరణలను తెలుసుకొని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కేసుల దర్యాప్తు పరిశోధనలు నిర్వహించాలని బాధితులకు సరైన సమయంలో న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల బాధ్యతగా వ్యవహరించి సిబ్బందిని కేటాయించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్వహించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తూ ఉండాలని తెలిపారు. ప్రజల కు ఇబ్బందులు కలిగించే వారి పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎంతటి వారినైనా ఉపేక్షించకూడదని తెలిపారు. బాధితులకు అండగా పోలీసు వ్యవస్థ ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు. పోలీసులకు యూనిఫామ్ అనేది అందాన్నిస్తుందని, విధుల నిర్వహణలో చక్కటి యూనిఫామ్ ధరించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పూర్తిగా అడ్డు కట్టవేసేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. విధుల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి నగదు రివార్డులను ప్రశంస పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. స్టేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఎస్ఐ డి రాధిక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు రిఫరీగా కొమ్ము కృష్ణ

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ పట్టణానికి చెంది న ప్రముఖ స్విమ్మింగ్ కోచ్ కొ మ్ము కృష్ణ మరో ఘనతను సా ధించారు. ఈనెల 27, 28,29 వ తేదీల్లో హైదరాబాద్ లోని గ చ్చిబౌలి వేదికగా జరగనున్న జాతీయ స్థాయి స్విమ్మింగ్ పో టీలకు ఆయన రిఫరీ గా ఎంపి కయ్యారు. ఈ నేపథ్యంలో మా జీ, డిసిసిబి చైర్మన్ అడ్డిభోజా రెడ్డి తో పాటు పలువురు క్రీడా ప్రముఖులు ఆయనను శాలు వాలతో ఘనంగా సత్కరించా రు. కార్యక్రమంలో జిల్లా గిరిజ న క్రీడల అభివృద్ధి అధికారి కోరెడ్డి పార్థ సారథి, క్ట్యక్య జ క్కుల శ్రీనివాస్, అథ్లెటిక్స్ యేషన్ సెక్రటరీ రాజేష్, కోశాధికారి రాకేశ్, %జస్త్రం% అకాడమీ రాకేశ్ బృందం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడ్డి భోజరెడ్డి మాట్లాడుతూ.... ఇప్పటికే జిల్లలో అనేక మంది స్విమ్మింగ్ క్రీడాకారులను తయారు చేసి వారికి నాణ్యమైన శిక్షణ అందిస్తున్న కొమ్ము కృష్ణ జాతీయ స్థాయి పోటీలకు రిఫరీగా ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. ఇదే స్ఫూర్తితో ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖర్లు అధిరోహించాలని ఆకాంక్షించారు.





# విద్యారంగ సమస్యల అధ్యయన యాత్ర కరపత్రాలు ఆవిష్కరణ

ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి: ఆసిఫాబాద్ జిల్లా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న విద్యారంగ సమస్యల అధ్యయన యాత్రకు సంబంధించిన కరపత్రాలను బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తుమ్మ రమేష్ గారు బీసీ యువజన సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుమ్మ రమేష్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో విద్యారంగం మరియు నిరుద్యోగ సమస్యలపై పోరాటం చేయడం అత్యంత అవసరమని అన్నారు. బీసీ ఉద్యమంతో పాటు విద్య, ఉపాధి తదితర సామాజిక సమస్యలపై నిరంతరం పోరాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బీసీ యువజన సంఘం నాయకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తుమ్మ రమేష్ ని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కొసరి మధుసూదన్, బోర్కుటే ప్రదీప్, ఆడెపు రాకేష్, పల్లెం రజినీకాంత్, సాయి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, 24,డిసెంబర్, (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లాలో దాగి ఉన్న పర్యాటక అందాలను ఫొటోలు, వీడియోల రూపంలో పరిచయం చేసిన వారికి పర్యాటకశాఖ ఆధ్వర్యంలో భారీ నగదు బహుమతులు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో కల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా యువజన క్రీడా సేవల అధికారి హనుమంతరెడ్డి, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి కార్యక్రమం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం '100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ' పోటీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో ఇప్పటివరకు ప్రాచుర్యం పొందని పర్యాటక ప్రాంతాలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ పోటీ నిర్వహించబడుతుందని, ప్రజలకు తెలియని జలపాతాలు, పురాతన దేవాలయాలు, ట్రెక్కింగ్ పాయింట్లు వంటి 100 కొత్త గమ్యస్థానాలను గుర్తించడం జరుగుతుందన్నారు. ప్రకృతి, వన్యప్రాణులు, కళా - సంస్కృతి, వారసత్వం, జలాశయాలు, వంటకాలు, గ్రామీణ జీవనం, రిసార్ట్స్, ఆధ్యాత్మిక ప్రాంతాలు, సాహస పర్యటనలు వంటి అంశాలపై ఫోటోలు, వీడియోలు పంపవచ్చని తెలిపారు. ఎంచుకున్న ప్రదేశానికి సంబంధించి 3 మంచి ఫొటోలు, గరిష్ఠంగా 50 సెకన్ల నిడివి గల వీడియో, ఆ ప్రదేశానికి రవాణా, బస, బడ్జెట్ వివరాలతో కూడిన 100 పదాల సమాచారాన్ని పోస్టర్ లో పేర్కొన్న గూగుల్ ఫామ్ / సోషల్ మీడియా ఎకౌంట్లకు ట్యాగ్ చేయవచ్చని తెలిపారు. ఉత్తమ ఎంట్రీలకు మొదటి బహుమతిగా 50 వేలు , ద్వితీయ బహుమతిగా 30 వేలు, తృతీయ బహుమతిగా 20 వేలను అందించడం జరుగుతుందని, 10 మందికి హరిత హొటల్స్ లో 2 రోజులు/ 1 రాత్రి ఉచిత వసతి కన్సోలేషన్ బహుమతులుగా అందజేస్తారని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు జనవరి 5వ లోగా ఎంట్రీలను పంపించాలని, విజేతలను సంక్రాంతి కైట్ ఫెస్టివల్ సందర్భంగా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు 100 శాతం గర్భవతుల వివరాలను నమోదు చేయాలి

లితెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీందర్ నాయక్



మంచిర్యాల, 24,డిసెంబర్, (ప్రజాజ్యోతి): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు 100 శాతం గర్భవతుల నమోదు చేయాలని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీందర్ నాయక్ సూచించారు . మంచిర్యాల జిల్లా కేంద్రం లోని మాతా శిశు సంరక్షణ కేంద్రంను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంను బుధవారం అయన ఆకస్మికంగా సందర్శించారు . ఈ సందర్భంగా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలపై సమీక్ష చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు 100 శాతం గర్భవతుల వివరాలను నమోదు చేయాలని , గర్భవతులకు అన్ని రకాల పరీక్షలు వైద్యాధికార ద్వారా చేయించాలని, 102 అంబులెన్స్ సహకారంతో స్కానింగ్ కేంద్రానికి తరలించాలని, స్కానింగ్ కేంద్రంలో ఇచ్చిన ఈ డి డి ప్రకారంగా గర్భవతుల నమోదు ప్రక్రియను ఎన్సీపీ కార్డులో నమోదు చేయాలని సూచించారు . అదేవిధంగా హైరిస్క్ గర్భవతులను గుర్తించి, ప్రతి ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారుల దగ్గర ఉండాలని, అదేవిధంగా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో హెల్ప్ డెస్క్ ద్వారా వారి వివరాలను ఉంచుకొని ఫోన్ చేసి వివరాలను తెలుసుకోవాలని ఆదేశించారు. గర్భవతులు ఏ ఆసుపత్రిలో ప్రసవం కోసం వస్తారో వారి వివరములను ముందుగా తెలియజేయాలని, ఆసుపత్రికి వచ్చేవారికి సరైన సౌకర్యాలు కల్పించాలని, సాధారణ ప్రసవాలపైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సి -సెక్షన్ తగ్గించడం ద్వారా తల్లి బిడ్డలు క్షేమంగా ఉంటారని ,మాతా శిశు సంరక్షణలో ఇది ముఖ్యమైన పాత్ర అని, మహిళా ఆరోగ్యంతో ఉంటే ఆ ఇంట్లో అందరూ ఆరోగ్యంగా ఉంటారని, కుటుంబ పరిస్థితులు మెరుగుపడతాయన్నారు . అదే విధంగా ఆర్థికంగా ఆరోగ్యంగా ఆ కుటుంబం ఉంటుందని, అందువల్ల గ్రామాలు, జిల్లాలు కూడా బాగుపడతాయన్నారు . కావున ప్రతి ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, వైద్యులు తల్లులకు ఇంటి వారికి సాధారణ ప్రసవాలపైన అవగాహన కలిగించాలని, అదేవిధంగా పుట్టిన పిల్లలకు నవజాత శిశు సంరక్షణ కేంద్రంలో అత్యవసర సేవలకు సౌకర్యాలు కల్పించాలని, చిన్న పిల్లల వైద్యులను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవలు సౌకర్యాలను పరిశీలించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, కీటక జనిత వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా లాంటివి ప్రబలకుండా అత్యవసర చర్యలు చేపట్టాలని, ప్రతి వారంలో రెండు రోజులపాటు డ్రైడే పాటిస్తూ కీటక జనిత వ్యాధులను తగ్గించుకోవాలన్నారు . వాతావరణ మార్పులతో వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్త పడాలని, మంచిర్యాల జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గిపోతున్నందున వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భవతులు, బాలింతలు, రోగులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అవగాహన కలిగించాలన్నారు . అసంక్రమణ వ్యాధులు జీవనశైలిలో మార్పుల ద్వారా వచ్చే వ్యాధుల వలన చాలామంది కష్టాలు పడుతున్నందున 30 సంవత్సరములు పైబడిన వారందరికీ పరీక్షలు చేసి బిపి ,డయాబెటిస్ ను గుర్తించి చికిత్సలు అందించాలని, క్యాన్సర్ కు సంబంధించిన రోగులు ఎక్కువ ఉన్నందున వారిని గుర్తించడము, వారికి వైద్య సాయం అందించడము చెయాలన్నారు . మాతా శిశు సంరక్షణ కేంద్రంలో క్యాన్సర్ వార్డును సందర్శించి తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా జాతీయ కుష్ఠ వ్యాధి నివారణ కార్యక్రమం నడుస్తున్నందున ఆరోగ్య కార్యకర్తలు వారి ప్రాంతాలలో గ్రామాలలో సర్వే కార్యక్రమాన్ని నిర్వహించి తగు చర్యలు చేపట్టాలని వైద్యులను ఆదేశించారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలపై అవగాహన సదస్సు

జైపూర్: డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి): తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు,జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో మంగళవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్యాంకు సేవలపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.గ్రామ ప్రజలకు వివిధ రకాల బ్యాంకు సేవలు, ఇన్సూరెన్స్ పాలసీలు, ఖాతాల నిర్వహణ విధానాలు, ప్రభుత్వ పథకాల లబ్ది ఎలా పొందాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అకౌంటెంట్ కవిత మాట్లాడుతూ, బ్యాంకు ద్వారా అందిస్తున్న ఇన్సూరెన్స్ సదుపాయాలు, పొదుపు ఖాతాల ప్రయోజనాలు, డిజిటల్ లావాదేవీల వినియోగం గురించి వివరించారు. గ్రామ ప్రజలు బ్యాంకు సేవలను సమర్థవంతంగా వినియోగించుకొని ఆర్థికంగా బలపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెగడపల్లి గ్రామ సర్పంచ్ రామగిరి రామన్న, ఐకెపి సీసీసీ శంకర్ పాల్గొని మాట్లాడారు. గ్రామాభివృద్ధికి బ్యాంకు సేవలు కీలకమని, ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఇన్సూరెన్స్ తీసుకోవాలని వారు తెలిపారు.అలాగే వివోఏలు గాలి రాజేశ్వరి, స్వరూప, గ్రామ పెద్దలు రిక్కుల అంజిరెడ్డి, మద్దుల మనోహర్ రెడ్డి, నరేడ్ల జయ కృష్ణారెడ్డి, మద్దుల రాజిరెడ్డి, సంఘ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు మంచిర్యాల జోన్ పరిధిలో పోలీస్ నాకాబంది

**మద్యం సేవించి డ్రైవింగ్‌కు చెక్....రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ చర్యలు**



**మంచిర్యాల, 24,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ ఉత్తర్వుల ప్రకారం మంచిర్యాల జోన్ వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు బుధవారం ఒకేసారి నాకాబంది లో భాగంగా వాహనాలను తనిఖీలను నిర్వహించారు. జిల్లాలో అక్రమ రవాణా,ప్రభుత్వ నిషేధిత పదార్థాలు రవాణా, అనుమానిత వ్యక్తుల కట్టడి, నేరాల నియంత్రణ, అవాంఛనీయ సంఘటనలను అరికట్టడానికి, అనుమానితులు, దొంగిలించబడిన వస్తువులు,సరైన పత్రాలు లేని వాహనాలను పట్టుకోవడానికి, భాగంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా కార్యకలాపాలు జరగకుండా కట్టడి చేయడంతో పాటు, దొంగతనాలు,చైన్ స్నాచింగ్ లు వంటి ఇతర నేరాలను నివారించేందుకు ఈ తనిఖీలు నిర్వహించడం జరిగింది. నాకాబందీ సమయంలో అనుమానిత వ్యక్తులు, అనుమానాస్పద వాహనాలను ఆపి సమగ్రంగా తనిఖీలను నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ వంటి ధ్రువ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్ లేని వారు, వాహన ధ్రువ పత్రాలు లేని వారిపై పోలీస్ అధికారులు కేసులు నమోదు చేశారు . జరిమానాలను విధించి వారికి రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు . అదేవిధంగా వాహనదారుల వివరాలు,వారు వెళ్లే ప్రదేశం వివరాలు, వాహనాలలో ఉన్న వారి వివరాలు తెలుసుకున్నారు. రామగుండం కమీషనరేట్ మంచిర్యాల జోన్ లో శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి సంబంధించి ఈ నాకాబంధి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రక్రియను రాబోయే రోజుల్లో కూడా నిర్వహించి, ఇలాంటి తనిఖీలు మరింత కఠినంగా కొనసాగిస్తామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని మంచిర్యాల జిల్లా పోలీసులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో బ్లాంకెట్ల పంపిణీ



**కాగజ్ నగర్ టౌన్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి ):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో చలి తీవ్రతకు లోనవుతున్న విద్యార్థినులు, మహిళలకు ఉపశమనం కల్పించేలా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలోని మాణిక్యాపూర్ కస్తూర్బా గురుకుల పాఠశాలలో చలి అధికంగా ఉండటంతో అక్కడి బాలికలకు మొత్తం రెండు వందల నలభై ఐదు బ్లాంకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సీవెల్ అధినేత శ్రీ బండారు సుబ్బారావు హైదరాబాద్ వాస్తవ్యులు వారి సహకారంతో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. అలాగే కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థినిలకు వేడినీటి సౌకర్యం అందించేందుకు నాలుగు గీజర్లు అందజేశారు అలాగే, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో తీర్యాని మండలం భీంపూర్ గ్రామంలో కూడా సేవా కార్యక్రమం చేపట్టారు. అక్కడి 23 మంది మహిళలకు బ్లాంకెట్లతో పాటు చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ రాచకొండ నాగేశ్వరరావు మరియు యువజన సంఘం సభ్యులు పాల్గొని సేవా భావాన్ని చాటారు.

## ఏసీపీ ని మర్యాదపూర్వకంగా కలిసిన గంగిపల్లి నూతన సర్పంచ్

**జైపూర్: డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండలంలోని గంగిపల్లి గ్రామంలో ఇటీవల నిర్వహించిన సాధారణ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నూతన సర్పంచ్ బుధవారం జైపూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ అధికారులను మర్యాదపూర్వకంగా కలుసుకుంటూ గ్రామాభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ వెంకటేశ్వర్‌ను ఎస్సై శ్రీధర్ ని సర్పంచ్ మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువతో సన్మానించారు. ఎన్నికల సమయంలో పోలీస్ శాఖ అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొనేలా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖతో సమన్వయంతో పని చేస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు.దీనికి స్పందించిన ఏసీపీ వెంకటేశ్వర్ మాట్లాడుతూ, గ్రామాల్లో శాంతిభద్రతలు కాపాడడంలో ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. గంగిపల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగేందుకు పోలీస్ శాఖ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.





## బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సన్మానించిన మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

మంచిర్యాల, 24,డిసెంబర్, (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం చిన్నగోపాల్ పూర్ గ్రామ నూతన ఉప సర్పంచ్ వార్డు సభ్యులను మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు బుధవారం సన్మానించారు .పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించి,ఉప సర్పంచ్ గా ఎన్నికైన కోట్నాక పొందు ను, వార్డు మెంబర్లు కొడప ప్రమోద్ కుమార్,జుగునక లింగు,గేడం ప్రవీణ్ లను మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తన నివాసంలో నడిపెల్లి దివాకర్ రావు శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు .

## బీసీ వర్గానికి ఆత్మ కమిటీ చైర్మన్ పదవి గర్వకారణం : డా రమేష్



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్‌లో నూతనంగా ఎన్నికైన ఆత్మ కమిటీ చైర్మన్ గడ్డల సత్యనారాయణ కి బీసీ సంక్షేమ సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం బాలేష్ మాట్లాడుతూ, ఆత్మ కమిటీ చైర్మన్ పదవి బీసీ వర్గానికి చెందిన నాయకుడికి లభించడం గర్వకారణమని, దీనివల్ల బీసీలకు తగిన న్యాయం జరిగిందని అన్నారు. గడ్డల సత్యనారాయణ నాయకత్వంలో రైతుల సమస్యలు పరిష్కారమై వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆయన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు రూప్నర్ రమేష్, పురుషోత్తం బాలేష్, గాజుల జక్కన్న, వైరాగడే మారుతి పటేల్ తదితరులు పాల్గొన్నారు

## లేటరల్ ఎగ్జిక్యూటివ్స్‌కు న్యాయం చేయాలి %-% (సిఎంఓఏఐ)డిమాండ్

**జైపూర్: డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండలంలోని ఎస్టిపిపిలో ఆపరేషన్స్ మైంటైనెన్స్ విభాగాల్లో పనిచేస్తున్న లేటరల్ ఎంట్రీ ఎగ్జిక్యూటివ్స్‌కు సమాన అవకాశాలు, సమ న్యాయం కల్పించేలా ప్రత్యేక పాలసీని రూపొందించాలని కోరుతూ (సి ఎం ఓ ఏ ఐ) ఆధ్వర్యంలో ఎస్టిపిపి ఈడి సిహెచ్ చిరంజీవి కి వినతిపత్రం అందజేశారు.లేటరల్ ఎగ్జిక్యూటివ్స్ తమ అనుభవం, నైపుణ్యంతో ప్లాంట్‌ను లాభదాయకంగా నడపడంలో కీలక పాత్ర పోషిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా(సి ఎం ఓ ఏ ఐ) బ్రాంచ్ ప్రెసిడెంట్ డి. పంతులా మాట్లాడుతూ ఎస్టిపిపిలో సమగ్ర పవర్ ప్లాంట్ క్యాడర్ ఏర్పాటు చేసి, డీపీసీని వెంటనే ఏర్పాటు చేయడంతో పాటు లేటరల్ ఎగ్జిక్యూటివ్స్‌కు ప్రత్యేక ప్రమోషన్ పాలసీని రూపొందించాలని డిమాండ్ చేశారు. ఎస్టిపిపి ఉన్నతాధికారులు,ప్రతినిధులు పాల్గొన్నారు.



# టీఎన్జీవో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**జైపూర్: డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):** టీఎన్జీవో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి గఅధ్యక్షతన టీఎన్జీవో భవన్,క్రిస్మస్ పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సభ్యులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ క్రిస్మస్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. యేసు ప్రభువు బోధించిన శాంతి, ప్రేమ, సోదరభావ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకలలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కేజియా రాణి, రాంకుమార్, తిరుపతి, సంయుక్త కార్యదర్శి సునీత, ప్రభు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్ కుమార్, స్పోర్ట్స్ సెక్రటరీ అనురాగ్, ప్రచార కార్యదర్శి యూసుఫ్ పాల్గొన్నారు.యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్ ప్రశాంత్, మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, లక్షెట్టిపేట యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోసిన్, కుమార్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ,జన సురక్ష పథకాలపై,ఆడేపల్లి గ్రామంలో అవగాహన సదస్సు

కౌటాల,తెలంగాణగ్రామీణ బ్యాంకు శాఖ వారి ఆధ్వర్యంలో.....



**చింతలమానేపల్లి:డిసెంబర్ 24,(ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానెపల్లి మండలం ఆడేపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కౌటాల శాఖ ఆధ్వర్యంలో జనసురక్ష పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాల వివరాలను బ్యాంక్ అధికారులు వివరించారు డ్వాక్రా రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ బ్యాంక్ లో తక్కువ వడ్డీతో రుణాలు ఇవ్వడం జరుగుతుందని బ్యాంక్ మేనేజర్ తెలిపారు. 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వరకు వయసు గలవారు సురక్ష బీమా యోజన పథకాన్ని కలిగి ఉండాలని,ఈ సందర్భంగా శాఖ నిర్వహణ అధికారి తెలియజేశారు. సురక్ష బీమా పథకానికి సంవత్సరానికి గాను 20 రూపాయల ప్రీమియం చెల్లించి రెండు లక్షల ప్రమాద బీమాను పొందవచ్చునని, అలాగే జీవనజ్యోతి బీమా యోజన పథకంలో 436 రూపాయలు సంవత్సరానికి చెల్లించి రెండు లక్షల సాధారణ లేదా ప్రమాద బీమా పొందవ చ్చునని తెలిపారు. కళాకారులతో డప్పు వాయిస్తూ పాటలు పాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లావాదేవీలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఆడేపల్లి సర్పంచ్ కోడిపే సుగుణ మాజీ సర్పంచ్ సంతోష్ గౌడ్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు కౌటాల శాఖ వాసు దబ్బా సిఎస్పి గంట లక్ష్మి నారాయణ సిఏ జీవిత గ్రామ పెద్దలు ,గ్రామ ప్రజలు, మహిళలు,యువకులు పాల్గొన్నారు.

# ఆదిలోనే విభేదాలు.. అభివృద్ధిపై అనుమానాలు



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి:** వాంకిడి మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం రచ్చకెక్కింది. సమావేశంలో వార్డు సభ్యులకు కూర్చోవడానికి కుర్చీలు ఏర్పాటు చేయకుండా అధికారులు తీవ్ర అవమానం చేశారంటూ మహిళా వార్డు సభ్యులు గ్రామ కార్యదర్శి శివకుమార్‌పై ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. అధికారుల వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తమైంది. ప్రమాణస్వీకారానికి ఇాముందు స్టేజీపై 15 కుర్చీలు ఏర్పాటు చేసిన అధికారులు, సర్పంచ్ ప్రమాణస్వీకారానికి రాగానే తమకు కేటాయించిన ఏడు కుర్చీలను తొలగించారని మహిళా వార్డు సభ్యులు మండిపడ్డారు. “మేము వార్డు సభ్యులం కాదా? ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులమా కాదా?” అంటూ అధికారులను నిలదీశారు. ఈ ఘటనతో సమావేశం ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. స్థానికులు కొందరు జోక్యం చేసుకోవడంతో వాగ్వివాదం మరింత తీవ్రమై, మాటల యుద్ధానికి దారి తీసింది. కొంతసేపు పాలకవర్గ సమావేశం పూర్తిగా గందరగోళ వాతావరణంలో కొనసాగింది. ఈ నెల 22న ముహూర్తం సరిగాలేదన్న కారణంతో సర్పంచ్ ప్రమాణస్వీకారానికి గైర్హాజరుకాగా, బుధవారం ఏడుగురు వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఇదే సమయంలో వివాదం చెలరేగి సమావేశం హాట్ టాపిక్‌గా మారింది. అంతేకాకుండా 10వ వార్డు సభ్యురాలు ప్రమాణస్వీకారానికి స్టేజిపైకి రాగానే సర్పంచ్ బీఆర్ఎస్ మద్దతుదారులు “ఉప సర్పంచ్ జిందాబాద్” అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయడం తీవ్ర చర్చకు దారి తీసింది. ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థి ఉప సర్పంచ్‌గా ఉండగానే ఈ విధంగా నినాదాలు చేయడం స్థానికులను విస్మయానికి గురిచేసింది.ఐపాలకవర్గ తొలి సమావేశంలోనే వర్గ విభేదాలు బహిర్గతం కావడంతో, రాబోయే ఐదేళ్లలో గ్రామపంచాయతీ పాలన ఎలా సాగుతుందన్న అనుమానాలు గ్రామ ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. అభివృద్ధి కంటే రాజకీయాలే ప్రధానంగా మారనున్నాయా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



# కలమడుగు సర్పంచ్ కు సన్మానం

**జన్నారం,డిసెంబర్24(ప్రజాజ్యోతి):** ఇటీవలే జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలుపొందిన జన్నారం మండలంలోని కలమడుగు గ్రామానికి చెందిన బొంతల నాగమణి మల్లేష్ లను వారితో పాటు చదువుకున్న 1991-92 బ్యాచ్ కు చెందిన ఎస్.ఎస్.సి విద్యార్థులు బుధవారం రోజున ఘనంగా సన్మానించారు. కలమడుగు గ్రామాభివృద్ధి కి కృషి చేయాలని,భవిష్యత్తు లో మరిన్ని పదవులు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ఏజిఎం బాబురావు, ఉపాధ్యాయులు పోలీస్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధే నా ధ్యేయం: కోవ మోతిరం



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి :** కోవ మోతిరం కోమటి గూడ గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. “గ్రామ అభివృద్ధి నా ధ్యేయం” అని స్పష్టం చేస్తూ, ప్రజల సహకారంతో కోమటి గూడను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన గతాన్ని గుర్తు చేస్తూ, సుమారు 30 సంవత్సరాల క్రితం తన తాతగారు ఉమ్మడి కానర్ గాం గ్రామ సర్పంచ్‌గా పనిచేశారని తెలిపారు. అప్పట్లో తన తాత గ్రామ అభివృద్ధికి చేసిన సేవలు తనకు ప్రేరణగా నిలిచాయని చెప్పారు. ఇప్పుడు ప్రజలు తనకు అవకాశం ఇచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తన తాత గ్రామానికి ఎలా సేవలందించారో, అదే బాటలో నడుచుకుంటూ కోమటి గూడ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీరు, రోడ్లు తదితర సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు.

# హలో కుమ్మర ఛలో హైదరాబాద్

**జన్నారం,డిసెంబర్24(ప్రజాజ్యోతి) :** హలో కుమ్మర చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల సంఘం మాజీ గౌరవ అధ్యక్షుడు కోడూరు చంద్రయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 28 ఆదివారం రోజున హైదరాబాదులోని బోడుప్పల్ రాఘవ బంకేట్ హాల్లో ఉదయం 9 గంటలకు కుమ్మర్ల మేదో మదన శిబిరం ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ కుమ్మర ప్రజాపతి మహా సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఏర్పాటు చేస్తున్నారని కావున ఆయా జిల్లాలోని కులస్తులు తరలిరావాలని కోరారు.



# మంచిర్యాల జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**జన్నారం,డిసెంబర్24(ప్రజాజ్యోతి)** నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బుధవారం రోజున మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మంచిర్యాల క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జన్నారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలకు అదనకు నిధులు కేటాయించాలని,అటవీ సమీప గ్రామాల్లోని ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా,పశువుల మేత సమస్య,ఇతర సమస్యలను,సీసీ రోడ్లకు, డ్రైనేజీలకు నిధులు మంజూరు చేయాలని, మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ కోసం ప్రతిపాదనలు పంపించాలని,ఇందిర ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసేలాగా సంబంధిత



అధికారులను ఆదేశించాలని కోరారు.ఎమ్మెల్యే వెంట జన్నారం మండల మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్ర శేఖర్ ఉన్నారు

# ఖమనలో పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ

**వాంకిడి, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** వాంకిడి మండల కేంద్రంలోని ఖమన గ్రామపంచాయతీలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పశువైద్య అధికారి డాక్టర్ శరణ్య ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఖమన గ్రామ సర్పంచ్ సునీత, ఉప సర్పంచ్ లోబడే లహుకుమార్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు నట్టల నివారణ ఎంతగానో ఉపయోగపడుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్, శ్రీకాంత్ పాల్గొని పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. అలాగే గ్రామస్తులు ప్రవీణ్, నానేష్, శంకర్,



రాహుల్, గోపాల్, రాకేష్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంతో పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, రైతులకు ఆర్థిక నష్టం తగ్గుతుందని నిర్వాహకులు తెలిపారు.

# గ్రామ కార్యదర్శి దురుసు ప్రవర్తనపై జర్నలిస్టు ఫిర్యాదు

**ఆసిఫాబాద్ టౌన్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** విధి నిర్వహణలో భాగంగా న్యూస్ కవరేజ్ కోసం వాంకిడి మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లిన జర్నలిస్టుపై గ్రామ కార్యదర్శి శివకుమార్ దురుసుగా, అవమానకరంగా ప్రవర్తించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఘటనపై బాధిత జర్నలిస్టు వాంకిడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం%ో% గ్రామపంచాయతీ కార్యాలయంలో న్యూస్ కవరేజ్ చేస్తుండగా గ్రామ కార్యదర్శి శివకుమార్ "మీరు ఎవరు? ఇక్కడికి ఎందుకు వచ్చారు?" అంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలిపారు. తాము రిపోర్టర్లమని చెప్పినా వినకుండా కార్యాలయం నుంచి బయటకు వెళ్లాలని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేవిధంగా వ్యక్తిగత వివరాలు అడిగి, ఫోన్ ద్వారా ఇతరులకు సమాచారం ఇచ్చి జర్నలిస్టులను అక్కడ ఉండనివ్వవద్దంటూ హెచ్చరించినట్లు ఆరోపించారు. ఇది జర్నలిస్టుల వృత్తి స్వేచ్ఛకు భంగం



కలిగించడమే కాకుండా బహిరంగంగా అవమానించడం, బెదిరింపులకు పాల్పడినట్లుగా ఉందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. గ్రామ కార్యదర్శి శివకుమార్పై తగిన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ ఘటనపై వాంకిడి పోలీసులు ఫిర్యాదు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు తెలిపారు.

# గుండి రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి:** తెలుగుదేశం పార్టీ నాయకులు దాసరి శ్రీనివాస్ గుండి రోడ్డు పనులు తక్షణం ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. వారు పేర్కొన్నట్లుగా, ఆర్టీసీ బస్సులు నేషనల్ హైవే చేరడానికి సుమారు రెండు కిలోమీటర్ల అదనపు దారి ఉపయోగించాల్సి వస్తుంది. ఒక్కొక్క బస్సు సుమారు నాలుగు ట్రిప్పులు వెళ్లి రావాల్సి ఉండటంతో, దీని వల్ల ఆర్టీసీకి సంవత్సరానికి లక్షల్లో రూపాయల నష్టం కలగడం గమనార్హం. దాసరి శ్రీనివాస్ తెలిపారు, యూనియన్ బ్యాంక్ ఎదురుగా గుండికి వెళ్లే దారి నేషనల్ హైవే వరకు బాగుచేయడం ద్వారా, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా, సమయం వృధా కాకుండా, ఆర్టీసీ బస్సులకు డీజిల్ ఆదా అవుతుంది. అలాగే సామాన్య ప్రజలకు కూడా ఇంధన వ్యయం తగ్గుతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ తరపున ఆయన అభ్యర్థన, ఆర్టీసీ డీఎం, ప్రజా ప్రతినిధులు మరియు జిల్లా కలెక్టర్ ఈ కిలోమీటర్ రోడ్డు మరమ్మత్తును తక్షణం చేపట్టాలని కోరారు.



# మున్సిపల్ కార్మికులకు పెండింగ్ వేతనాలు మరియు పి.ఎఫ్ చెల్లించేంతవరకు పోరాటం ఆగదు

**వెలిశాల క్రిష్ణమాచారి సిఐటియు జిల్లా సహాయక కార్యదర్శి**

**కాగజ్ నగర్ టౌన్,డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి ):** కాగజ్నగర్ పట్టణ మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వెలిశాల క్రిష్ణమాచారి సిఐటియు జిల్లా సహాయక కార్యదర్శి మాట్లాడుతూ కాగజ్నగర్ మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికుల గత నాలుగు నెలల నుండి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని బకాయిలో ఉన్న పి.ఎఫ్ ఈ.ఎస్.ఐ కోటి యాభై లక్షలు చెల్లించాలని జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ గారికి పలుసార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోని పరిస్థితి ఉంది. కాబట్టి కార్మికులకు గత నాలుగు నెలల నుండి వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని కాగజ్నగర్ మున్సిపల్ లో పనిచేసే కార్మికులు పనిచేసిన కాలానికి వేతనాలు చెల్లించాలని ఆందోళనలు చేస్తే తప్ప గాని వేతనాలు ఇవ్వలేని పరిస్థితి ఉన్నది ఇప్పటికే మున్సిపల్ కార్మికులకు ప్రతినెల క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన అధికారుల తీరు మారే పరిస్థితి లేదు కావున ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు కాగజ్నగర్ మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని కార్మికుల పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ పోరాటనికి మున్సిపల్ కమిషనర్ గారే బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి శంకర్ మున్సిపల్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవ్ మల్లేశ్ రమేష్ ఇ లక్ష్మి ఈశ్వరమ్మ దుర్గమ్మ శోభ ప్రియదర్శిని తిరుపతి బాపు లక్ష్మణ్ మహేందర్ రాకేష్ మరియు మున్సిపల్ కార్మికులందరూ పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ చొరవతో బోరింగ్ పునరుద్ధరణ

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి:** జంబుల్ ధరి గ్రామపంచాయతీ పరిధిలోని మంచిగూడ కాలనీలో కొన్ని నెలలుగా చెడిపోయి పనిచేయని బోరింగ్‌కు నూతన సర్పంచ్ పవన్, ఉప సర్పంచ్ గుర్నూలే




ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు. మరమ్మతులు పూర్తికావడంతో మళ్లీ నీటి సరఫరా ప్రారంభమై కాలనీవాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు తాత్కాలిక ఉపశమనం లభించింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇటీవల విజయం సాధించిన అనంతరం బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్, ఉప సర్పంచ్ వెంటనే సమస్యపై దృష్టి సారించారు. బోరింగ్ పనిచేయకపోవడంతో గ్రామస్తులు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్న విషయం తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పవన్, ఉప సర్పంచ్ గుర్నూలే మాట్లాడుతూ గ్రామంలో తాగునీరు, పరిశుభ్రత, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. తక్షణ సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ గా ధీరజ్ భౌమిక్

## నియమించిన కేంద్ర ప్రభుత్వా న్యాయ వ్యవహారాల శాఖ





**డిసెంబర్ 24, సిర్పూర్(టి) నియోజకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతిని:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని విలేజ్ నెంబర్:7, నజ్రుల్ నగర్ ఇస్గావ్ క్యాంప్ సిర్పూర్ కాగజ్నగర్ కు చెందిన న్యాయవాది ధీరజ్ భౌమిక్ ను మినిస్టరీ ఆఫ్ లా అండ్ జస్టిస్ ద్వారాకేంద్రప్రభుత్వ న్యాయ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ గా నియమించా రని న్యాయవాది ధీరజ్ భౌమిక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసంద ర్భంగా అడ్వకేట్ ధీరజ్ భౌమిక్ మాట్లాడుతూ. తనకుఈ బాధ్యత ను అప్పగించిన భారత ప్రభుత్వా నికి అదేవిధంగా కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ జేశారు ఈ పదవిలో భాగంగా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన న్యాయ వ్యవ హారాలను నిజాయి తీగా, నిబద్ధతతో నిర్వర్తిస్తానని ఆయన తెలిపారు. ఈనియామకం వీరి న్యాయ జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టమని న్యాయ వర్గాలు అభిప్రాయం వ్యక్తం పరిచాయి.

# మేయర్ గ్రామపంచాయతీ కార్యదర్శిపై రిపోర్టర్ల పిటిషన్ వాంకిడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు




**ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ డిసెంబర్ 24** వాంకిడి మండల కేంద్రంలోని మేయర్ గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమార్ ప్రవర్తనపై స్థానిక మీడియా రిపోర్టర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో మీడియా ప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు చేసి దురుసుగా ప్రవర్తించారంటూ ఆరోపిస్తూ రిపోర్టర్లు కలిసి వాంకిడి పోలీస్ స్టేషన్‌లో పిటిషన్ సమర్పించారు. ప్రజా సమస్యలపై సమాచారం సేకరించేందుకు వెళ్లిన మీడియా మిత్రులపై కార్యదర్శి అవమానకరంగా మాట్లాడడంతో పాటు విధులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ ఘటన జర్నలిజం స్వేచ్ఛను హరించే విధంగా ఉందని రిపోర్టర్లు ఆరోపించారు. ఈ సందర్భంగా రిపోర్టర్లు మాట్లాడుతూ ప్రజలకు సమాచారం అందించడమే మీడియా బాధ్యత అని, అలాంటి తమపై బెదిరింపులు మరియు దుర్భాషణలు అస్సలు సహించబోమని స్పష్టం చేశారు. కార్యదర్శి ప్రవర్తనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని పోలీసులను వారు కోరారు. వాంకిడి పోలీసులు రిపోర్టర్ల నుంచి పిటిషన్ స్వీకరించి విషయం పై విచారణ చేపడతామని తెలిపారు. పూర్తి విచారణ అనంతరం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

# ఇందిరానగర్ సర్పంచ్, వార్డ్ మెంబర్ కాంగ్రెస్‌లో చేరిక



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి :** ఇందిరానగర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన సర్పంచ్ దారవత్ అరుణ కృష్ణ మరియు వార్డ్ మెంబర్ సుమలత కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ కార్యాలయంలో జరిగింది. శ్యామ్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చేరిన వారు, పార్టీ చేపడుతున్న అభివృద్ధి పథకాలపై ఆకర్షితులై సభ్యత్వం పొందారు. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ పార్టీ కండువలు కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించడంతో పాటు, అభివృద్ధికి మారుపేరు కాంగ్రెస్ పార్టీనే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు ఇతర పార్టీ కార్యకర్తలు పాల్గొని, కొత్త సభ్యులను పార్టీకి స్వాగతం పలికారు.



# బాలలలో దేశభక్తి, నైతిక విలువలను పెంపొందించాలి

## జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్

**కొమురం భీం జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 ప్రజా జ్యోతి :** బాలలలో సత్యం, ధర్మం పట్ల నిబద్ధత, దేశభక్తి, నైతిక విలువలను పెంపొందించాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 30 తేదీన కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో నిర్వహించనున్న వీర్ బాల్ దివస్ ను పురస్కరించుకొని పాఠశాలలు, కళాశాలలలో విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన, క్విజ్, డిబేట్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని కాగజ్ నగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డిగ్రీ కళాశాల, బెండర డిగ్రీ కళాశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు దేశభక్తి, నైతిక విలువలపై అవగాహన కల్పించడం జరిగిందని, ధర్మం కోసం ప్రాణాలు అర్పించిన వీర బాలల త్యాగాన్ని గుర్తు చేసి, వారి విలువలను సమాజానికి తెలియజేయడం వీర్ బాల్ దివస్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు

# భారతదేశ దశ మార్చిన నాయకులు స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి

**మంచిర్యాల/చెన్నూర్ , 24,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** స్వాతంత్రం తర్వాత భారతదేశాన్ని ప్రపంచంలో గర్వంగా నిలబెట్టిన నాయకుడు ప్రధాని స్వర్గీయ వాజ్పేయి అని భాజపా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్ కొనియాడారు. వాజ్పాయ్ శత జయంతి వేడుకల సందర్భంగా చెన్నూరు పట్టణంలోని పాత బస్టాండ్ లో భుధవారం రాత్రి ఏర్పాటు చేసిన దీపాంజలి కార్యక్రమంలో పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చిన తర్వాత వాజ్పాయ్ పరిపాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని పోక్రాన్ అను పరీక్షలు నిర్వహించి ప్రపంచ దేశాలకు భారతదేశం అణు శక్తిని చాటారని, స్వర్ణ చతుర్భుజి పథకం ద్వారా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అట్టాక్ నుంచి కటక్ వరకు రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టి దేశంలో రవాణా సౌకర్యాన్ని పెంపొందించే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు . ఆర్థిక సంస్కరణలను ప్రోత్సహించి, దేశాన్నిఆర్థికంగా బలపడడానికి దోహదపడ్డారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తుమ్మ పాల్ , రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు భత్తుల సమ్మయ్య, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు రాపర్తి వెంకటేశ్వర్, ప్రధాన కార్యదర్శిలు కాయిత వెంకటేష్, మౌనిక రౌత్ శంకర్ లు, జిల్లా కార్యవర్గ సభ్యులు కేవీఎం శ్రీనివాస్,ముత్యాల శ్రావణి ,తలారి రాజయ్య, రాష్ట్ర బి జే యై ఎం సభ్యులు ఏతం శివకృష్ణ, స్వరూప , దుర్గాప్రసాద్,గణేష్ సింగ్ , వర్ధన్, చెన్నూరు రూరల్ అధ్యక్షులు బుర్ర రాజశేఖర్ గౌడ్,బీజేపీ నాయకులు రాజా రామ్ , వెంకట్, తదితర నాయకులు పాల్గొన్నారు.

